# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 201 (కాంప్లిమెంటరీ కాపీ) 29-4 - 2024 పేజీలు : 14

Digital Edition



జగన్ ఆదేశాలతోనే

## అక్రమాస్తుల కేసు

- ఎఫ్ఐఆర్‌లో వైఎస్సార్ పేరు చేర్చిన వ్యక్తికి ఏఏజీ పదవి : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- వైఎస్సార్ పేరును చేర్చింది పొన్నవోలు సుధాకర్‌రెడ్డేనన్న షర్మిల
- సీఎం అయిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవి కట్టబెట్టారని ఆరోపణ
- తండ్రి పేరును చార్జ్‌షీట్‌లోకి ఎక్కించిన వ్యక్తికి హడావుడిగా ఆ పదవి ఎందుకిచ్చారని నిలదీత

2

( ఆంధ్రప్రదేశ్ ) ఏప్రిల్ 28

# ఎందుకెయ్యాలె కమలానికి ఓటు?..

- అక్కరకు రాని సుట్టం బీజేపీతో ఫాయిదా లేదు: కేసీఆర్
- పనికిరాని నినాదాలు ఇచ్చినందుకా?
- ఒక్క హామీ కూడా నెరవేర్చనందుకా?
- మనకు మెడికల్ కాలేజీ ఇవ్వనందుకా?
- విభజన హామీలు అమలు చేయనందుకా?
- మోటర్లకు మీటర్లు పెట్టమన్నందుకా?
- మన కోసం తన్లాడే నేను కావాల్నా?.. గాయిగత్తర మోదీ కావాల్నా?
- పాలమూరుకు మోదీ 25 పైసలు కూడా ఇయ్యలే
- బీజేపీ, కాంగ్రెస్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలె..
- ఆ 2 పార్టీలకు కర్రుకాల్చి వాతపెట్టే సమయమొచ్చింది
- రైతుబంధు రేవంత్ అబ్బ జాగీరా?.. ఐదేకరాలకే ఇస్తవా?..
- నాగర్‌కర్నూల్ బస్సు యాత్రలో కేసీఆర్
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వల్లే తెలంగాణ గురుకులాలకు ఖ్యాతి వచ్చిందని ప్రశంసలు



హైదరాబాద్,

తెలంగాణ ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్‌తోనే పంచాయితీ పడిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఎక్కడైనా పాలోళ్లకు పంచాయితీ పడితే గట్టిగా నిలబడేందుకు ఒక పంజును ఏర్పాటు చేసుకుంటారని, ఇప్పుడు తెలంగాణ ప్రజలకు.. కాంగ్రెస్‌కు జరిగే పంచాయితీలో మీ పంజుగా కేసీఆర్ కొట్లాడతాడని అభయమిచ్చారు. అందుకు తగిన ఎంపీల బలాన్ని ఓటు ద్వారా తనకు ఇస్తే అసమర్థ కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెడతానని, హామీలన్నీ నెరవేర్చేలా వారి మెడలు వంచుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలోని ఉయ్యాలవాడలో రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడారు. నేడు బీఆర్ఎస్ ఆవిర్భవించిన గొప్ప రోజు అని, తెలంగాణ రాష్ట్రానికి శంకుస్థాపన జరిగిన రోజు అని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోతే తప్ప బాగుపడదనే ఉద్దేశంతో సరిగ్గా 23 ఏండ్ల క్రితం పిడికెడు మందితో, గుండె ధైర్యంతో, ఉ క్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించిన రో జని పేర్కొన్నారు. ఉద్యమంలో భాగంగా అనేకసార్లు నాగర్‌కర్నూలు వచ్చినట్టు గుర్తుచేసుకున్నారు. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వ చ్చుడో' ఏదో ఒకటి తేల్చాలని ఆమరణ దీక్షకు పోతే తనను ఖమ్మం జైలులో వేశారని పేర్కొన్నారు.

**ఆ గౌరవం పాలమూరుకే**

తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ఆ గౌరవం ఎప్పటికీ పాలమూరుకే ఉంటుందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణలో పదేండ్లపాటు కోడి తన పిల్లలను సాదుకున్నట్టుగా సాదుకున్నట్టు తెలిపారు. 50 ఏండ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పాలనలో పాత మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా రాలేదని, తాను ఐదు కాలేజీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

**రోజుకు పదిసార్లు పోతున్న కరెంటు**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక్క ఏడాదిలోనే కరెంటును బాగుచేసి, 24 గంటల కరెంటు ఇచ్చామని కేసీఆర్ తెలిపారు. ఇప్పుడు తరచూ కరెంటు పోతున్నదని, రాత్రి బావులకాడికి పోవుడు, తేళ్లు, పాములు కుట్టు డు మళ్లీ మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 225 మంది రైతులు చనిపోయారని, కొందరు ఆత్మహత్య చేసుకుంటే, మరికొందరు కరెంటు షాక్‌తో,

మిగతా 2లో



వైసీపీకి రాజీనామా చేయడంపై

## క్లారిటీ ఇచ్చిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు

- ప్రజాసేవకు వైసీపీ వేదిక కాదనిపించింది.. అందుకే వెంటనే బయటకు వచ్చేశానన్న రాయుడు
- పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనలో చేరానని వెల్లడి
- రాష్ట్ర ప్రగతి కోసం ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలని కోరిన అంబటి రాయుడు
- గుంటూరు జిల్లా తెనాలిలో రాయుడు పర్యటన

2

# గోదావరి నీళ్లు అందించడమే లక్ష్యం

మంత్రి తుమ్మల



రానున్న రోజుల్లో వైరా ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లను తెచ్చి లంకాసాగర్ ప్రాజెక్ట్ నింపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో ఆయన నేడు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ వేంసూరు మండలం లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. గోదావరి నీళ్లు తప్ప ఏ పదవులు నాకు ముఖ్యం కాదన్నారు. , గతంలో చేసిన వారందరినీ మరిపించే విధంగా శ్రీరాముడి దయతో అభివృద్ధి చేసే అవకాశం కలిగిందన్నారు.మంచి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రఘురాం రెడ్డి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు.. కొంతమంది చేతగాని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు%ి%. కష్టాలు , అప్పులు ఉన్నప్పటికీ , విచ్ఛిన్నమైన పరిపాలనను సరిదిద్ది అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. స్వాతంత్ర దినోత్సవం నాటికి 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించారని తెలిపారు. రైతుల్లో చిరునవ్వు చూసేందుకు ఎన్ని ఇబ్బందులు ఉన్న రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు.



## చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే..

సీఎం జగన్

( ఆంధ్రప్రదేశ్ ) ఏప్రిల్ 28

చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమేనంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాడిపత్రిలో బహిరంగ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోతారని అన్నారు.నన్ను ఒక్కడిని చేసి అందరూ మూటగట్టుకొని వస్తున్నారని ఆవేదన చెందారు. వాళ్లందరికీ ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు.తన నమ్మకం దేవుడు, ప్రజలపైనే పెట్టానని చెప్పారు. నాలుగున్నరేళ్లు లంచాలు, వివక్షతలేని పాలన అందించామని వెల్లడించారు. 58 నెలల పాలనలో ఎక్కడా వివక్ష లేదు, లంచాలు లేవు అన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో మాట్లాడే పిల్లలు కూడా అనర్గలంగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. గ్రామాల్లోనే అన్ని సేవలు అందేలా చేశామని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇప్పుడున్న పథకాలు అన్నీ ఆగిపోతాయని తెలిపారు. చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తల పెట్టడమే అన్నారు.చంద్రబాబు మ్యానిఫేస్టో విడుదలకు సిద్ధమవుతున్నారని, ఆయన మాయమాటలకు పడిపోవద్దని అన్నారు. తనకు ఏ జెండాతో పొత్తులు లేవని, జనాలకు మంచి చేసిన నమ్మకమని అన్నారు. మ్యానిఫేస్టోలో 99 శాతం అమలు చేశామని

మిగతా 2లో



## జగన్ కు భాస్కర్ అవార్డు ఇవ్వాలి

- జగన్‌కు భాస్కర్ అవార్డు ఇవ్వాలి
- సీఎంను తాకిన గులకరాయి చాలా స్పెషల్ అంటూ వ్యంగ్యం
- అలాంటి రాళ్లతో రోడ్లు వేస్తే అద్భుతంగా ఉంటాయన్న యువనేత
- మంగళగిరి మండలంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వ్యాఖ్యలు

2



## కాంగ్రెస్ హామీలు మరో జన్మ ఎత్తిన అమలు సాధ్యం కాదు : ఈటల

2

# జగన్ ఆదేశాలతోనే అక్రమాస్తుల కేసు

( ఆంధ్రప్రదేశ్ ) ఏప్రిల్ 28

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోమారు విరుచుకుపడ్డారు. అక్రమాస్తుల కేసులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ తొలుత చేర్చలేదని పేర్కొన్నారు. ఆ తర్వాత జగన్ ఆదేశాలతోనే ఎఫ్ఐఆర్‌లోకి ఆయన పేరు ఎక్కిందని తెలిపారు. విశాఖపట్టణంలో మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ జగన్ ఆదేశాలతో వైఎస్సార్ పేరును పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేర్చారని ఆరోపించారు. ఈ కేసు నుంచి జగన్‌ను బయటపడేసేందుకు ఇలా ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఆ తర్వాత జగన్ సీఎం పదవి చేపట్టిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవి దక్కిందని తెలిపారు. వారిద్దరి మధ్య ఎలాంటి సంబంధమూ లేకపోతే హడావుడిగా ఏఏజీ పదవిని ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. తండ్రి పేరును చార్జ్‌షీట్‌లో చేర్చిన వ్యక్తికి పదవి ఎందుకిచ్చారని షర్మిల ప్రశ్నించారు.

# వైసీపీకి రాజీనామా చేయడంపై క్లారిటీ ఇచ్చిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు

జై తెలంగాణ న్యూస్ ( ఆంధ్రప్రదేశ్ ) ఏప్రిల్ 28

గతంలో వైఎస్సార్‌సీపీలోకి వెళ్లినప్పటికీ అక్కడి వాతావరణం చూశాక ప్రజాసేవకు ఇది వేదిక కాదనిపించిందని, అందుకే వెంటనే బయటకు వచ్చేశానని భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు. జనసేనాని పవన్ కల్యాణ్ నాయకత్వం, ఆయన ఆశయాలు నచ్చి జనసేన పార్టీలోకి వచ్చానని తెలిపారు.వైసీపీ ఎమ్మెల్యేలు సైతం సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసే పరిస్థితి ఉండదని రాయుడు విమర్శించాడు. రాచరికం, ఆధిపత్య ధోరణి తరహాలోనే ఆ పార్టీ పాలన సాగిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతి, యువతకు ఉపాధి కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరముందని ఓటర్లను కోరారు. ప్రతి ఓటు సద్వినియోగం కావాలని ఓటర్లను ఆయన కోరారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగులో శనివారం ఆయన పర్యటించారు. కాగా అంబటి రాయుడు వైసీపీలో చేరిన తర్వాత కొన్ని రోజుల వ్యవధిలోనే ఆ పార్టీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. వైసీపీ తరపున గుంటూరు ఎంపీ టికెట్‌ను ఆయన ఆశించారని, అయితే వైసీపీ మొండిచెయ్యి చూపించడంతో రాయుడు ఆ పార్టీ నుంచి బయటకొచ్చారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే..

మొదటిపేజీ తరువాయి

అన్నారు. మంచి చేసిన తర్వాతనే మీ బిడ్డ మీ దీవెనలను కోరుతున్నాడని జగన్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా బటన్ నొక్కి 2.75 లక్షల కోట్ల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు.చంద్రబాబు అలివి కానీ హామీలతో మీ ముందుకు ఖచ్చితంగా వస్తాడని, వాటిని నమ్మితే నట్టేట మునిగినట్లేనని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2.31 లక్షల ఉద్యోగాలను కల్పించిన ఘనత మీ ప్రభుత్వ హయాంలోనేనని అన్నారు. ఇంటివద్దకే పథకాలను డోర్ డెలివరీ చేసిన ఘనత కూడా మీ బిడ్డ హయాంలోనే జరిగిందన్నారు. పేద పిల్లలు చదువుకునే బడులు బాగుపడ్డాయని అన్నారు. ఆసుపత్రులు మెరుగుపడ్డాయని తెలిపారు. గ్రామాలకు వచ్చి ఫ్యామిలీ డాక్టర్ వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు అండగా నిలబడేందుకు రైతు భరోసా కేంద్రాలను గ్రామాలలోనే ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచామని తెలిపారు. గ్రామాలన్నీ ఈరోజు ఎంత అభివృద్ధి చెందాయో? ఎన్ని మార్పులు వచ్చాయో? మీకు తెలుసునని అన్నారు.

# జగన్ కు భాస్కర్ అవార్డు ఇవ్వాలి

( ఆంధ్ర ప్రదేశ్ ) ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అద్భుతమైన నటుడని, సినిమాల్లో నటిస్తే ఆయనకు భాస్కర్ అవార్డు కచ్చితంగా వస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆదివారం మంగళగిరి మండలంలోని నీరుకొండలో యువనేత రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. జగన్ నటన గురించి రాజమౌళికి ఫోన్ చేసి చెబుతానని, భాస్కర్ అవార్డు అందుకునే స్థాయిలో నటిస్తున్న జగన్ తో ఓ సినిమా చేయాలని కోరతానని అన్నాడు. దీంతో అక్కడున్న జనంలో నవ్వులు విరిసాయి. జగన్ ను తాకిన ఆ గులకరాయికి మ్యాజిక్ వచ్చని వ్యంగ్యంగా విమర్శించారు. తొలుత జగన్ ను తాకిన ఆ గులకరాయి అక్కడితో ఆగక పక్కనే ఉన్న వెల్లంపల్లికి తాకిందని, ముందు ఎడమ కంటికి తాకి ఆపై తలచుట్టూ తిరిగి కుడికన్నును కూడా గాయపరచడం మ్యాజిక్ కాక మరేమిటని ప్రశ్నించారు. ఈ ఘటనలో సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలు ఇచ్చిన బిల్డప్ పై లోకేశ్ సెటైరికల్ గా స్పందించారు.

## రచ్చబండలో ప్రజల సమస్యలు వింటూ..

నీరుకొండలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేశ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమకు కౌలు డబ్బులు సక్రమంగా అందడంలేదని రైతులు వాపోయారు. రాజధానిలో పింఛన్ డబ్బులు కూడా సకాలంలో అందడంలేదన్నారు. దీంతో లోకేశ్ స్పందిస్తూ.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధానిలో పేదలకిచ్చే రూ.5 వేల పింఛన్ పథకం కొనసాగిస్తామని, ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న అసైన్డ్ రైతుల పింఛన్ ను వడ్డీతో సహా చెల్లిస్తామని లోకేశ్ వివరించారు.

# ఎందుకెయ్యాలె కమలానికి ఓటు?..

మొదటిపేజీ తరువాయి

ఇం కొందరు పొలం వద్ద పాముకాటుకు గురై చనిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు 24 గంటల కరెంటు ఇస్తున్నట్టు చెప్తున్నారని మండిపడ్డారు.

**పంట కొనుగోళ్లకు దిక్కేలేదు**

'రైతుబంధు అందరికీ వచ్చిందా?' అని ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రశ్నించారు. దీనికి వారు రాలేదని చెప్పడంతో 'అయ్యా ముఖ్యమంత్రీ.. ఇదీ ప్రజల భాష' అని చెప్పారు. తాను ప్రజల మధ్యన నిల్చొని మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లకు రూ. 2,500 వచ్చాయా? రూ. 2 లక్షల రుణమాఫీ అయిందా? కల్యాణలక్ష్మి తులం బంగారం వచ్చిందా? ఆడపిల్లలకు స్కూటీలు వచ్చాయా? వరికి రూ. 500బోనస్ వచ్చిందా? అని ప్రజలను ప్రశ్నించగా, వారు 'రాలేదు రాలేదు' అని సమాధానం ఇచ్చారు.

**మళ్లీ బోర్లు.. నీటి ట్యాంకర్లు**

తమ పాలనలో మిషన్ భగీరథ పథకం పెట్టి ప్రతి ఇంటికీ నీళ్లు ఇచ్చి, మున్సిపాలిటీల్లో రూపాయికే కనెక్షన్ ఇచ్చి, ప్రతి పేదవాడి ఇంట్లో నల్లా ఫ్రీగా పెట్టి తాగునీటిని సరఫరా చేశామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు బోర్లు, నీళ్ల ట్యాంకర్లు ఎందుకొస్తున్నాయని ప్రశ్నించారు.

**రైతుబంధు డబ్బులు నీ అబ్బ జాగీరా?**

రైతుబంధును 5 ఎకరాల వరకే ఇస్తామని అంటున్నారని, మరి ఆరెకరాల రైతులు, 9-10 ఎకరాలున్న రైతులు ఏం పాపం చేశారని కేసీఆర్ ప్రశ్నించారు. 10-15 ఎకరాల రైతులకన్నా ఇవ్వాలి కదా.. అని కేసీఆర్ అనగానే 'ఇవ్వాలి.. ఇవ్వాలి' అని జనం నినాదాలు చేశారు. రైతుబంధు ఇస్తే వాళ్ల అయ్య జాగీరేమన్నా పోతుందా? అని నిలదీశారు. ప్రజల సొమ్మును వారికే ఖర్చు చేయాలని వివరించారు. ప్రభుత్వాల సహకారం లేకుండా వ్యవసాయం జరగదనే దేశంలో ఎన్నడూ లేని విధంగా రైతుబంధును సృష్టించినట్టు తెలిపారు. తమ హయాంలో రైతుబంధు డబ్బు లు ఠంచన్‌గా పడేవని, ఎక్కడున్నా సెల్‌ఫోన్లు టింగుటింగుమని మోగేవని చెప్పారు.

**యువకులు గ్రామాల్లో చర్చ పెట్టాలి**

'ఈ దేశం, రాష్ట్రం యువకులది. మీరు ఆలోచన చేయాలి. ఒక గాడ్పులో కొట్టుకొని పోవద్దు. ఈ రాష్ట్రం శాశ్వతం. మీ భవిష్యత్తు శాశ్వతం. మన బతుకులు నిలవాలంటే బీఆర్ఎస్ గెలువాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. 'యువకులు ఆలోచించాలి. ఉన్మాదంలో పడిపోవద్దు. నరేంద్రమోదీ గాయి గత్తర కావా లో? మన బతుకులు కావాలో? మన పంట లు కావాలో? మన పొలాలు బాగుండాలో? మీరే ఆలోచన చేయండి. ఊరికే నినాదం చెప్పడం కాదు. మీ గ్రామాల్లో చర్చ పెట్టండి' అని యువకులకు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'మన కోసం తండ్లాడే బీఆర్ఎస్‌ను కాపాడదామా? మన బతుకుల్ని ఆగం చేసేవారిని కాపాడదామా? అని చర్చ పెట్టాలి. ఈ మాటలు చెప్పి గ్రామ గ్రామాన ప్రతి చెల్లికి, తల్లికి దండం పెట్టి ఓటు అడగండి. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మన హక్కులను కాపాడుకుందాం. అన్ని సాధించుకుందాం' అని కేసీఆర్ ఆకాంక్షించారు.

**ముస్లిం సోదరులు ఆలోచించాలి**

తెలంగాణ సెక్యులర్ రాష్ట్రమని, తాము అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇమాములను ఆదుకున్నామని తెలిపారు.ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేకంగా గురుకులాలు పెట్టామని, మహిళలకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. నాగర్‌కర్నూలు బరిలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చదువుకున్నవాడని, మంచి వ్యక్తని కితాబిచ్చారు. ముస్లిం సోదరులు సైతం ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**సీఎంకు కర్రుకాల్చి వాతపెట్టాలె**

'ఆనాడు మీ అందరి అండదండలతో 15 ఏండ్లు అన్నం తిన్నమో, అటుకులు బుక్కినమో పోరాటం చేసినం. నేను కూడా దీక్ష చేపట్టి తెలంగాణ తెచ్చా' అని కేసీఆర్ చెప్పారు. అలాంటి వ్యక్తిని 'కేసీఆర్ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా. నీ చెడ్డీ కూడా గుంజుకుంటా అని ముఖ్యమంత్రి అంటుండు. ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాష. ఇది ధర్మమేనా? తెలంగాణ సాధించిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగ చేసిన వ్యక్తిని. రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు కొట్లాడి తెచ్చుకున్న వ్యక్తిని. నన్ను అలా అనొచ్చునా' అని నిలదీశారు. 'ఎవరికి కర్రుకాల్చి వాతపెట్టాలో, ఎవర్ని అందలం ఎక్కించాలో అనే శక్తి మీ దగ్గర ఉన్నది. దయచేసి బీఆర్ఎస్‌ను గెలిపించండి. నాకు శక్తి ఇవ్వండి. మళ్లీ మన గవర్నమెంటే వస్తుంది. అందులో అనుమానం అవసరం లేదు' అని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు.

**ప్రవీణ్‌కుమార్ అల్లాటప్పా వ్యక్తి కాదు**

'నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అల్లాటప్పా వ్యక్తి కాదు. మంచిగా చదువుకున్న నాయకుడు. మాజీ ఐపీఎస్ అధికారి. నాగర్‌కర్నూలు చిత్రపటాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టే బాధ్యత కేసీఆర్‌ది అని ప్రవీణ్‌కుమార్ చెప్పారు. అలంపూర్‌లో పుట్టిన బిడ్డ. సొంతగడ్డకు సేవ చేయాలని మీ ముందుకు వచ్చాడు. మీరు బలాన్ని ఇస్తే ప్రవీణ్‌కుమార్‌తో సహా జిల్లా ముఖ్యనాయకులందరూ కలిసి ముఖ్యమంత్రి మెడలు వంచి అన్ని హామీలు అమలు చేయిస్తాం. ఆ శక్తిని, బలాన్ని మీరు అందించాలె. నేను ముఖ్యమంత్రి అయినంక ప్రవీణ్‌కుమార్‌ను పిలిచి గురుకులాలను బాగా నడుపుతున్నారని చెప్పి, ఇంకా బాగా నడపాలని చెప్పా. బడ్జెట్ పెంచుకొమని చెప్పా.

గురుకులాను జూనియర్ కాలేజీలుగా చేయాలని చెప్పా. ఇప్పుడు తెలంగాణ గురుకులాలంటే అంతర్జాతీయ స్కూల్స్‌కు సమానం. అద్భుతమైన డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఐటీలు, ఐఐఎంలు, ఐపీఎస్‌లు, పైలట్లు, ఎవరెస్టు శిఖరాలు ఎక్కిన బిడ్డలను తయారు చేసిండు. ఆయనకొక కమిట్‌మెంట్ ఉంది. దేశాన్ని బాగు చేయాలని ఉంది. అట్టడుగు వర్గాలను పైకి తేవాలని, రైతులను కాపాడుకోవాలని, రాష్ట్రానికి మేలు చేయాలని ఉంది. ఆషామాషీ వ్యక్తి కాదు. ఇట్లాంటి వ్యక్తులు గెలిస్తే మనందరికీ మేలు జరుగుతుంది. ఇట్లాంటి వ్యక్తి మరోసారి దొరకరు. దయచేసి ఆలోచన చేయండి' అని కేసీఆర్ కోరారు.

**బీజేపీ అక్కరకు రాని చుట్టం**

తెలంగాణలో ఉన్న బీజేపీ అక్కరకు రాని చుట్టమని కేసీఆర్ అభివర్ణించారు. 'నరేంద్రమోదీ నూరు నినాదాలు చెప్పారు. 'భేటీ పడావో.. భేటీ బచావో' ఏడన్నా కనిపించిందా? 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'తో దేశం ఏమన్నా బాగుపడిందా? ధరలు పెరిగినయ్, పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధర పెరిగింది. సామాన్యుడు బతికే పరిస్థితి లేదు' అని పేర్కొన్నారు. 'మేకిన్ ఇండియా' ఏడన్నా కనిపిందా? 'స్టార్టప్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' కనిపించిందా? వికసిత్ భారత్ వికసించిందా? దళితుల బతుకులు, పేదల బతుకులు మారినయా? బుల్లెట్ ట్రైన్‌లు వచ్చినయా? రైతుల ఆదాయం డబుల్ అయిందా? అమృత్‌కాల్ వచ్చిందా? మరి ఎందుకు వేయాలి వారికి ఓటు' అని ప్రశ్నించగా.. 'ఓటు వెయ్యం' అంటూ బదులిచ్చారు.

**నవోదయ లేదు.. మెడికల్ కాలేజీ ఇవ్వలే**

ఏ రాష్ట్రంలో ఎన్ని జిల్లాలుంటే అన్ని జిల్లాలకు ఒక్కో నవోదయ పాఠశాల ఇవ్వాలన్న నిబంధన ఉన్నదని, వంద ఉత్తరాలు రాసినా, దండంపెట్టి అడిగినా మోదీ పట్టించుకోలేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మోదీ ఇచ్చి ఉంటే నాగర్‌కర్నూలులో ఏర్పాటుచేసి ఉండేవారమని తెలిపారు. 150 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నా పోతున్నా సీఎం, మంత్రులు అబద్ధాలు చెప్తున్నారు. శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి భోజనం చేస్తుంటే కరెంటు పోయింది. నన్ను ఇబ్బంది పెట్టేందుకే తీశారేమోనని ఆరా తీస్తే రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని చెప్పారు.

-కేసీఆర్

**పిడికిలెత్తి హర్షధ్వానాలు**

తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు జరిగే పంచాయితీలో మీ పంజుగా ఎవరిని ఎన్నుకుంటారని ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ అడిగిన ప్రశ్నకు 'కేసీఆర్ కేసీఆర్' అంటూ పెద్ద ఎత్తున నినదించారు. 'తెలంగాణ ప్రజల తరఫున మీ పంజుగా నేను కొట్లాడాల్నా?' అన్న ప్రశ్నకు.. 'చేద్దాం.. చేద్దాం' పిడికిలెత్తి ముక్త కంఠంతో నినదించారు. 'మీ తరఫున ఈ దుర్మార్గపు కాంగ్రెస్ మెడలు వంచాలంటే నాకు మీ బలం ఇవ్వాలె. చదువుకున్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలవాలె' అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

**భగ్గుమన్న తెలంగాణలో నన్ను అడుగడుగునా అక్కున చేర్చుకుంటున్నరు. పూలు చల్లి,**

గుమ్మడికాయలు కొడుతున్నరు. రకరకాల పద్ధతుల్లో స్వాగతం చెప్తున్నరు. ఈ ప్రభుత్వానికి

కర్రుకాల్చి సురుకు పెట్టాలని జనానికీ అర్థమైంది. మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.

మన తెలంగాణ బాగుపడతది. ఏం రంది పడాల్సిన అవసరం లేదు. జై తెలంగాణ.

-కేసీఆర్

రాష్ట్రంలో చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట కిందట శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయింది. ప్రతిరోజూ సీఎం, డిప్యూటీ సీఎం కరెంట్ పోవటం లేదని ఊదరగొడుతున్నారు. కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది?

-కేసీఆర్ ట్వీట్

# మనలో మనకే ఓర్వలేని తనం : కేటీఆర్



వేములవాడ , ఏప్రిల్ 28 న్యూస్ )

మనలో మనకే ఓర్వలేని తనం ఎక్కువైందని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మనల్ని మనమే ఓడించుకున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వేములవాడలో బీఆర్ఎస్ నియోజకవర్గ బూత్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు.ఒకరికి పెత్తనం ఇస్తే మరొకరికి కోపం వస్తుందని.. ఈ ఓర్వలేనితనం వల్లే పార్టీలో సమన్వయలోపం జరిగిందని.. లోక్సభ ఎన్నికల్లో అలా జరగకుండా అప్రమత్తం అయ్యామని తెలిపారు. మరోవైపు బీజేపీ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. పదేళ్లలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. అన్ని ధరలు పిరం చేసిన పిరమైన ప్రధాని.. మోదీ అని విమర్శించారు. మతం పేరుతో ప్రజల మనసుల్లో విషం నింపుతున్నారని, అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్కు కనీసం వంద మందికి పైగా కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ ఒకరిద్దరున్నా వాళ్లు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఆ ఒక్కరిద్దరిపై బీఆర్ఎస్ పైచేయి సాధించలేకపోతోందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ హామీలు మరో జన్మ ఎత్తిన అమలు సాధ్యం కాదు

కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని మరో జన్మ ఎత్తినా వాటిని అమలు చేయడం సాధ్యం కాదని మల్కాజిగిరి బీజేపీ లోక్ సభ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఇందు ఫార్చ్యూన్ విలాస్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్? హామీలు ఇస్తుంటే ఆర్థిక మంత్రిగా పని చేసిన వ్యక్తిగా వీటి అమలు సాధ్యం కాదని తాను మొత్తుకున్నానని తాజా మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా కాంగ్రెస్ హామీలు అమలు చేస్తే రాజీనామా చేస్తానని చాలెంజ్ చేస్తున్నారు ఆ స్థాయికి పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ హామీలు అమలు జరగాలంటే రూ.2 లక్షల కోట్లు కోవాలని కానీ రాష్ట్రంలో అదనంగా రూ.5 వేల కోట్లు కూడా ఖర్చుపెట్టలేని పరిస్థితి ఉందన్నారు. ఆలాంటప్పుడు కాంగ్రెస్ హామీల అమలు ఎలా సాధ్యమో ఆలోచించాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జై శ్రీరామ్ పేరుతో ఓట్లు అడుగుతున్నారంటూ ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు ఈటల కౌంటర్ ఇచ్చారు. మోడీ అభివృద్ధిపేరుతో ఓట్లు అడుగుతున్నారే తప్ప కేవలం జై శ్రీరామ్ పేరుతో ఓట్లు అడుగుతున్నారనేది తప్పు అన్నారు. ఎవరైనా సరే కళ్లు నెత్తికెక్కిమాట్లాడకూడదని, మన పరిధి, మన స్థాయిని మించి మాట్లాడితే ప్రజలు గమనిస్తున్నారనే సోయి ఉండాలని హెచ్చరించారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల మందికి ఇండ్లు కట్టించిందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కల్పన గురించి గొప్పగా చెప్పిన కేసీఆర్ ఇళ్లను మాత్రం ఎక్కడా కట్టలేదని ఆరోపించారు. కేంద్రం 2 లక్షల 53వేల ఇస్తే కట్టినం అని చెప్పినవి 1 లక్ష 75 వేల ఇండ్లు అయితే పంచినవి 40 నుంచి 50 వేలు మాత్రమేనని విమర్శించారు.

## కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్



మంచిర్యాల పట్టణంలో.ఆదివారం కొక్కిరాల రఘుపతి రావు ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలో అంబలి పంపిణీ ట్రస్ట్.ప్రధాన కార్యదర్శి కొక్కిరాల సత్యపాల్ రావు ప్రారంభించారు. ఐబీ చౌరస్తా , బస్టాండ్ ఏరియా కూరగాయల మార్కెట్ ఏరియాల్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ కొక్కిరాల సత్య పాల్ రావు మాట్లాడుతూ, వేసవికాలంలో చలివేంద్రాల తో పాటు అంబలి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం. సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈకార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి రుక్మిణి , మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు బింగి ప్రవీణ్ తన అనుచరులచే బిజెపి పార్టీలో చేరిక



### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన. మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్



ప్రజా గొంతుక న్యూస్.

మంచిర్యాల పట్టణంలో ఆదివారం రోజున తాండ్ర పాపారాయుడు ఫంక్షన్లో నిర్వహించిన ఓబీసీ మోర్చా సమావేశంలో బి.ఆర్.ఎస్ మంచిర్యాల పట్టణ యువజన అధ్యక్షుడు బింగి ప్రవీణ్ బి. ఆర్.ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరినారు పార్టీ జిల్లా అధ్యక్షులు వెర్రపల్లి రఘునాథ్ బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాత శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు

ఈ సందర్భంగా యువ నాయకుడు బింగి ప్రవీణ్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల. సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు, యువకులకు,పేద మధ్యతరగతి వారికి న్యాయం జరిగిందని అన్నారు, మళ్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు, మరి కొద్ది రోజుల్లో.నా అనుచర వర్గంతో మాట్లాడి త్వరలోనే బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తానని తెలిపారు ఈరోజు పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు నస్పూర్ యూత్ ప్రెసిడెంట్ చల్ల విక్రమ్, చిలుకూరి సత్యనారాయణ, తిలక్ నగర్ యూత్ ప్రెసిడెంట్ బోరే వెంకటేష్,నాగవెల్లి వినోద్, నేరెళ్ల కళ్యాణ్,చుంచు శ్రీకాంత్,తొంగల సురేష్, మహమ్మద్ రియాజ్ తదితరులు బి.ఆర్.ఎస్ పార్టీ వీడి బిజెపి పార్టీలో చేరినారు.

## గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్ట్



ప్రజా గొంతుక ప్రతినిధి/వెంకటాపురం

ములుగు జిల్లా వాజేడు మండలం లోని గుమ్మడిదొడ్డి గ్రామం శివారు లో ఉన్న స్మశాన వాటికలో గంజాయి సేవిస్తున్న ఆరుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు .కారం జయంత్, కారం పవన్ ,కారం కృష్ణ మనోహర్

కారం శ్రీరామ్ ,బోధబోయిన వినయ్

మడకం పవన్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు వారి వద్దనున్న మూడు సెల్ ఫోన్లు కేజీ గంజాయి 30000 ల నగదు స్వాధీనం చేసుకున్నారు యువత చెడు వేసనాలకు బానిసలై వారి యొక్క బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు


## కామ్రేడ్లతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భేటీ




ఖమ్మం ఏప్రిల్ 28: (ప్రజా గొంతుక %శ్రీ

సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వె%శీ%కటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. తుమ్మల యుగే%శీ%ధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# సాహస బాలుడు ఎం.సాయిచరణ్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కొత్తూరు మండలో, నందిగామ 26న షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం శివారులోని ఓ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదం నుంచి ఆరుగురిని కాపాడిన సాయిచరణ్..ఇటీవలే పదో తరగతి పూర్తి చేసిన 15ఏళ్ల సాయిచరణ్..రంగారెడ్డి జిల్లా షాద్ నగర నియోజకవర్గం నందిగామకు చెందిన సాయిచరణ్..సాయిచరణ్ సాహసాన్ని అభినందించిన సీఎం ఈ కార్యక్రమంలో షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ నందిగామ మండల్ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, చంద్రపాల్, కుమార స్వామి గౌడ్ బాలుడి తల్లిదండ్రులు పాల్గన్నారు.

# అక్రమ నిర్మాణం పై అధికారాలు చర్యలు తీసుకోవాలి

## స్థానిక మహిళ ఉగ్గే చంద్రకళ

ప్రజా గొంతుక న్యూస్ :



మంచిర్యాల జిల్లా.హాజీపూర్ మండలము ముల్కల్ల గ్రామ పంచాయతీ లోని 170 సర్వే నెంబర్ లో ఓ వ్యక్తి నిర్మించిన నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో నివసించే వారికి ఇబ్బంది కలిగించే విధంగా ఉందని అదే నిర్మాణం పక్కన నివసిస్తున్న ఉగ్గే. చంద్రకళ అనే మహిళ మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు.మా వీధిలోని మురికి కాలువ నీరు కానీ, వర్షపు నీరు కానీ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా వెళ్లకుండా నిరోధంగా ఈ నిర్మాణం నిర్మించారని రానున్న రోజుల్లో వర్షాకాలంలో అనేక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అలాగే రహదారి పక్కనే విద్యుత్ మిషన్ నిర్మాణం కూడా చేపట్టడం కోసం ప్రయత్నాలు చేయడం జరుగుతున్నదని, ఇది నిర్మాణం చేపడితే వచ్చి పోయే పిల్లలకు, స్థానిక ప్రజలకు కూడా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ఆ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన స్థలం ఓ సర్వే నెంబర్ లో ఉందని, అక్కడ నిర్మాణం చేపట్టకుండా మరో సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణం చేయడం జరిగిందని,గ్రామ పంచాయతీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు విన్నవించినప్పటికి ఎలాంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామ, మండల, జిల్లా నాయకులు,అధికారులు చొరవ తీసుకుని వారి పై చర్య తీసుకోవాలని కోరారు.

# తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ...

-ఏఎన్ఎం మంగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలో ఎండలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరువయ్యాయి. ఎండల భయంతో బయట అడుగుపెట్టాలంటేనే జనం జంకుతున్నారు. దీంతో చాలామంది ఇండ్లకే పరిమితమవుతున్నారు.అయితే ఇంట్లో ఉన్నప్పటికీ, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం మంగ అన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ...

రూమ్ టెంపరేచర్ 26 నుంచి 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోవాలి.

ప్రతి అరగంటకు ఒకసారి వాటర్ తాగుతూ ఉండాలి. రోజుకు కనీసం 4 నుంచి 6 లీటర్ల వాటర్ తాగాలి.

ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్?దుస్తులనే వాడాలి.కిటికీలు, డోర్లు ఓపెన్ చేసి ఉంచాలి. వేడిగాలి నేరుగా లోపలికి రాకుండా కర్టెన్స్?కట్టాలి.చల్లగాలి కోసం అవసరమైతే కిటికీలకు తడి పరదాలు, థర్మకోల్?షీట్స్ కట్టాలి.వృద్ధులు ఎక్కువగా మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి.పిల్లలు, గర్భిణులు పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి.

వడదెబ్బ తగిలినవారు కూల్?డ్రింక్స్?అస్సలు తాగొద్దు.సాధ్యమైనంత వరకు మసాల ఫుడ్స్?కు దూరంగా ఉండాలి.

వడదెబ్బకు గురైతే తడిబట్టతో బాడీని తుడుచుకోవాలి.ఇండ్లను చల్లగా ఉంచుకోవాలని ఆమె అన్నారు.సమ్మర్?లో బాడీ టెంపరేచర్? 99 డిగ్రీల ఫారన్? హీట్?? దాటితే చెమట రూపంలో నీరు బయటకు వెళ్లిపోతుంది. దీంతో ఆ వ్యక్తి డీహైడ్రేషన్?కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు వడదెబ్బ తగిలిన వ్యక్తి కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది. సాధ్యమైనంత వరకు ఇండ్లను కూల్?గా ఉంచుకోవాలి. రోజూ కనీసం 4 నుంచి 6 లీటర్ల నీళ్లు తాగాలి. డీహైడ్రేషన్ బారినపడిన వాళ్లు సాఫ్ట్ డ్రింక్స్? తీసుకోకుండా నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, ఓఆర్ఎస్?లాంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవాలి.

# మంచిర్యాల లో గడప గడపకు ప్రచారంలో భాగంగా

మాజీ మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం



ఆదివారం రోజున మంచిర్యాల మున్సిపాలిటీ లోని 16వ వార్డులో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు.

అలాగే అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి, ఓటు వేయకుండా కారు గుర్తు కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతు రుణమాఫీలో భాగంగా 2 లక్షల రూపాయలు ఒకేసారి అమలు చేయలేక మాట దాటవేస్తూ ప్రతి ఇంటిలోని మహిళలకు 2500 రూపాయలు అమలు చేయలేక కాలయాపన చేస్తూ మోసపూరితమైన గారడీలు చేస్తుందని అన్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టీ తో గెలిపించాలి

-ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర ఏప్రిల్ 28(ప్రజా గొంతుక ):

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దవంగర మండల పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి నాయకులకు దిశానిర్దేశం చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేసి మన అభ్యర్థి కడియం కావ్య ని బారి మెజారితో గెలిపించాలని కోరారు,ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు, అసెంబ్లీ ఎన్నికల కంటే మన నియోజకవర్గం లో ఎక్కువ మెజారిటీ రావాలని అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దవంగర మండలం నుండి నాలుగు వేల ఎనిమిది వందల పై చిలుక మెజారిటీ అందించారు, పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థి కడియం కావ్య కి పది వేల పై చిలుక మెజారిటీ మీ మండలం నుండి అందించాలని కోరారు,మీరు కష్టపడి పని చెయ్యండి మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి,నెహ్రూ నాయక్, ప్రవీణ్ రావు,దుంపల శ్యామ్,జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచేందర్,ఉపాధ్యక్షుడు రంగు మురళి,ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు,సతీష్,బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,ఎస్టి సెల్ అధ్యక్షుడు సీతారామ్ నాయక్,తోట కురి శ్రీనివాస్,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్



వేణు,యూత్ అధ్యక్షుడు,హరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య , బానోత్ వెంకన్న,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల స్వామి,మరియు వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మార్చే దమ్ము ఉందా

### రాజ్యాంగాన్ని టచ్ చేస్తే భారతదేశ రెండుగా విడిపోవడం ఖాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి



భారత రాజ్యాంగం అంటే ఆశామాషి కాదు అనే సత్యాన్ని గమనించాలి భారతదేశంలో ప్రతి పౌరుడు సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని మతాలు అన్ని కులాలకు స్వేచ్ఛనిస్తూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యం బ్రతికుండలని ఎన్నో కలలుగని అనేక కష్ట నష్టాలు వచ్చిన వెనకడుగు వేయకుండా రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాంటి రాజ్యాంగం ఉండబట్టే ఈనాడు మనం భారత దేశంలో స్వేచ్ఛగా బ్రతుకుతున్నాం కానీ కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని మతతత్వ శక్తులు మేము అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తాం అంటూ పగటి కలలు కనడం వెర్రితనమే అవుతుంది రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తే అవి వారి వినాశానికి సంకేతం అని భారత దేశంలో ఉండబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకుంటాయా అని ఎందుకు ఆలోచించడం లేదో తెలుసుకోవాలి ఇవ్వాళ భారత రాజ్యాంగం మనము ప్రభుత్వాలను నడుపుతున్న పరిపాలన చేస్తున్నాము అనే సత్యాన్ని గమనించాలి రాజ్యాంగాన్ని మారుస్తామంటే భారతదేశంలో ఏ కులము ఏ మతము ఉండొద్దని వారి ఆలోచన అయితే భారతదేశంలో ఉండబడిన ప్రజాస్వాంకవాదులు మేధావులు విద్యార్థులు యువకులు ఏకమైతే భారత రాజ్యాంగాన్ని టచ్ చేస్తే ఏమవుతదో ఒకసారి ఆలోచించాలి మూర?ంగా ఆలోచన లేకుండా రాజ్యాంగ మారుస్తామంటే అది మీ వల్ల కాదు కదా అది ఎన్నటికీ ఆ కల నెరవేరదని గుర్తుంచుకోవాలి. రాజ్యాంగం మార్చాలి అంటే మళ్ళీ మనువాదం తీసుకురావడమేనా ఇది గమనించాలి. ఇప్పటికైనా ఆలోచించాలి రాజ్యాంగాన్ని మారిస్తే భారతదేశం రెండుగా విడిపోవడం ఖాయం

సంగిశెట్టి క్రిస్టఫర్.సామాజిక కార్యకర్త

# బీజేపీ ఎంపికి ఒక్క అవకాశం ఇవ్వండి

అల్లాపూర్ మరియు తండాలో ఇంటింటి ప్రచారం

జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్

దళిత మోర్చా జిల్లా కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ మరియు తండాలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,దళిత మోర్చా జిల్లా కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ

భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో విశ్వగురువుగా తీసుకువెళుతూ దేశాన్ని అగ్రస్థానంలో నింపారాని అన్నారు. ప్రభుత్వ పాలన నుండి కరోనా కాలంలో ఇంత జనాభా ఉన్న దేశం దివాళా తీస్తుంది అనే విపక్షాల మధ్యలో దేశ ఆర్థిక వ్యవస్థను సరైన దిశలో నడిపి ప్రపంచలో టాప్ 5 దేశాల నడుమ నడిపిస్తున్నారని కొనియాడారు.ప్రపంచ దేశాల మధ్యలో నడ్డి విరిగిపోయి మాటే పడిపోయిందా అనే సోకాల్డ్ ప్రధానమంత్రి ఉన్న దుస్థితి నుండి భారత్ అంటే ప్రపంచాన్ని శాసిస్తుంది అని, ఒక్క భారత్ పాస్పోర్టు చూపితే చాలు ఫ్రీ వీసా లు ఇచ్చే దిశగా చివరకు విదేశాల్లో ఉన్న పాకిస్థాన్ ప్రజలు కూడా భారత్ జెండాలు చూపి బ్రతికిపోతున్న స్థాయికి విదేశాంగ శాఖను కొత్త శిఖరాలకు చేర్చిన ఘనత మోడీదని తెలిపారు.

ఇంత మార్పుకు కారణం నువ్వు నేను మనం వేసిన ఓటు, మన ఓటు శక్తి ఎలాంటిదో తెలుసుకొని వెయ్యండి.కుటుంబ పాలనలు తరిమికొట్టి మన భావితరాలకు మంచి భవిష్యత్తు ఇచ్చే దిశగా బీజేపీ కి ఓటు వెయ్యండి.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్



నాయక్, మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, సీనియర్ నాయకులు మోనాచారి, బిచ్చన్న, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన భీమయ్య, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, అల్లాపూర్ బిజెపి నాయకులు బోయ బుగ్గయ్య, బోయ వెంకటయ్య, రాతికింది రాజు,యువ నాయకులు పోమాల నరేష్, పోమాల వెంకటేష్, ఉప్పరి శంకర్, అల్లాపూర్ హుసుణ్య నాయక్, దుముష నవీన్, బోయిని శేఖర్, పోమాల లక్ష్మణ్,సందని బంధయ్య, సందని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## "నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించిన టిటిఎఫ్ బృందం"



వివాహ కార్యక్రమంలో పాల్గొన్న టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సహాధ్యక్షులు

ఇల్లందు/భద్రాద్రి/ప్రజా గొంతుక న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్ సోదరుడు మధు రాథోడ్ యువ శ్రీ దంపతుల వివాహ వేడుకలో పాల్గొని టిటిఎఫ్ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ నాయకులు ఆశీర్వచనాలు అందించారని జిల్లా అధ్యక్షుడు మోహన్ రాథోడ్ పేర్కొన్నారుఈ సందర్భంగా తెలంగాణ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సహాధ్యక్షులు మాలోతు రామారావు, బానోతు రాములు నాయక్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ బిచ్చ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజవత్ రాము జిల్లా ప్రధాన బాధ్యులు భూక్య బిచ్చ, రామచంద్ర, బాబులాల్, భాస్కర్, భద్రాది కొత్తగూడెం జిల్లా ..మండల ప్రధాన బాధ్యులు వీరభద్రు, వస్రం, సోమల, రాము,రమేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మేడే ను జయప్రదం చేయండి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు రేపాక లక్ష్మీపతి, మండల అధ్యక్షులు షేక్ అమీర్ కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. మేడే దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక పండుగగా మే డేని భావిస్తారని మే 1వ తేదీన అంతర్జాతీయంగా దాదాపు 180 దేశాలు మేడే దినోత్సవాన్ని జరుపుకుంటాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. 1886 వ సంవత్సరంలో పని గంటల కొరకు చికాగోలో మొదలైన పోరాటంలో కార్మికుల రక్తం నుండి ఉద్భవించిందే ఎర్రజెండా అన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఇతర కార్మిక సంఘాలు వారి వారి జండాలను సృష్టించుకున్నారని కేవలం ఎర్రజెండా మాత్రం కార్మికుల రక్తం నుంచి ఉద్భవించిందన్నారు. భారతదేశంలోకి మొదటిసారిగా ఏఐటీయూసీ ద్వారానే ఎర్రజెండా వచ్చిందన్నారు. 104 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏఐటీయూసీ నే అని ఆయన కొనియాడారు. భారతదేశంలో మొదటిసారిగా ఏఐటీయూసీ నాయకులు, కమ్యూనిస్టు నేత సింగారవేలి శెట్టి ఆర్ 1923వ సంవత్సరంలో మద్రాసు నగరంలో ఎగరవేశారన్నారు. తాడిత పీడత అనగారిన వర్గాల శ్రేయసు కై పోరాడేది కేవలం ఎర్రజెండా నేనన్నారు. కార్మికుల సంక్షేమం కొరకు జరిగే పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ పండుగకు ఎలాంటి ఎలక్షన్ కోడ్ ఆంక్షలు పెట్టకూడదని ఆయన




ఈ సందర్భంగా అధికారులను కోరారు. మే డే. స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మికుల హక్కుల సాధనకై పోరాడరని ఆయన ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జాల నరసింహ, ఏఐటియుసి సభ్యులు పోలేపల్లి లింగయ్య, పోలేపల్లి నరసింహ, పోలేపల్లి లాలయ్య, షేక్ సైదులు, షేక్ ఖలీల్, షేక్ జానీ పాషా, షేక్ నిరంజన్, మేడి లక్ష్మయ్య, దోటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండలంలో పోలింగ్ బూతులను సందర్శించిన డీఎస్పీ తిరుపతిరావు.




ప్రజా గొంతుక న్యూస్/గంగారం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈరోజు గంగారం మండలంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, గూడూరు సిఐ బాబురావు , గంగారం ఎస్సై రవికుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి మండలంలోని గంగారం, కోమట్ల గూడెం, చింతగూడెం, జంగాలపల్లి, మద్రిగూడెం, కామారం, పొనుగొండ్ల గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్ లను, ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశాలలో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు గారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసువారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్

# కేసీఆర్ బాధ కరెంట్ గురించి కాదు.. పొలిటికల్ పవర్ కట్ చేశారని

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అధికారం లేకపోవడంతో కేసీఆర్ తట్టుకోలేక పోతున్నారని అందుకే 100 రోజుల కాంగ్రెస్ పాలనపై నిందలు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ధ్వజమెత్తారు.కేసీఆర్ బాధంతా ఎలక్ట్రిసిటీ పవర్ కట్ గురించి కాదని ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రజలు పొలిటికల్ పవర్ కట్ చేశారని బాధతో ఉన్నారని విమర్శించారు. అందువల్లే విద్యుత్ కోతలపై లేనిపోని నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన నివాసంలో మీడియాతో కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలో ఉండగా ఎన్నడు ప్రజలు గుర్తుకు రాని కేసీఆర్ కు ఇవాళ ఎంపీ ఎన్నికల్లో గత్యంతరం లేక ప్రజల్లోకి వచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ బయటకు వస్తే ఎండల హీట్, రాకుంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో హీటు ఉందని అందువల్లే ఆయన ఆలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

కేసీఆర్ కు తెలంగాణ ప్రజలపై నిజంగా ప్రేమ లేదని మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. మాట ఇచ్చి మాట తప్పే వ్యక్తి కేసీఆర్ అని ఆయన మంచి నటుడు డైలాగ్స్ చెప్పడంలో దిట్ట అని సెటైర్ వేసారు. 10 నిమిషాలు భోజనం చేసే సమయంలో కరెంట్ పోతే వంద రోజుల పరిపాలనపై నిందలు వేస్తున్నారన్నారు. పదేళ్లు సీఎంగా పని చేసి పదవి పోగానే కేసీఆర్ ట్విట్టర్ అకౌంట్ ఓపెన్ చేయడం చూస్తే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదని సెటైర్ వేశారు. అధికారంలో ఉన్నప్పుడు ట్విట్టర్ ఆన్ చేసి ఉంటే పేదలు, సామాన్యులు వాళ్ల బాధలు మీ దృష్టికి తీసుకువచ్చేవారు కదా అన్నారు. ప్రతిపక్షంలోకి రాగానే ట్విట్టర్ ఓపెన్ చేయడం వెనుక మతలబు ఏంటి అని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నారు.

బీఆర్ఎస్ ను గెలిపిస్తే వెనుక డోర్ నుంచి బీజేపీ పంచన చేరుతారని అదే కాంగ్రెస్ ను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని చెప్పారు. అబద్ధాలు ఆడటంలో కేసీఆర్ నెంబర్ వన్ అయితే కేటీఆర్ నెంబర్ టు అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కలవడం ఎప్పుడైనా కలిసిందా? ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వారిసి సపోర్ట్ చేస్తే కాంగ్రెస్ ఇండిపెండెంట్ కోసం పోరాటం చేసిందన్నారు. ఈ రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం ఇప్పటిది కాదన్నారు. సోనియా అంటే మోడీకి భయం పట్టుకుందని



ధ్వజమెత్తారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా దిగిపోయే నాటికి తులం బంగారం రూ.28 వేలు ఉంటే బీజేపీ పదేళ్ల పాలనలో రూ.70 వేలు దాటిందని విమర్శించారు.నేడు బల్మూర్ మండల పరిధిలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉంటున్నందుకు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువజన సంఘా నాయకులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతి నిధి నక్కల లింగారెడ్డి

నాగార్జునసాగర్ నియోజకవర్గం

త్రిపురారం మండలం,బుడ్డి తండా గ్రామ వాస్తవ్యులు అయినటువంటి శ్రీమతి %ఽ% శ్రీ ధనావత్ జ్యోతి -మంగీలాల్ (లేటు) కుమారుడు కిషన్-దీపిక ల వివాహానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రదాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి, మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కలసాని చంద్రశేఖర్ యాదవ్, అబ్దుల్ కరీం,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎండి ఖలీల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బిఆర్ఎస్ జిల్లా నాయకులు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని అనేక పోరాటాలలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుడు ఎండి ఖలీల్ షాదీఖాన చైర్మన్ ,మార్కెట్ కమిటి డైరెక్టర్ గా పదవులు నిర్వహించడం జరిగింది.ఆదివారం రోజున ఎండి ఖలీల్ మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఆయనకు ఎమెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంచితనం, ఆయన చెసే అభివృద్ధి నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు.

# మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీకి అడ్డ పట్నం సునీత గెలుపును ఎవరు ఆపలేరు.!

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాస్కి గౌడ్


గొంతుక /తెలంగాణ బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజ్ గిరిలో ఊపందుకున్న ప్రచారం.. మల్కాజిగిరి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం వనస్థలిపురం చురస్తా లో పోగొన్నారు, మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం వనస్థలిపురం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాస్కి గౌడ్ మాట్లాడుతూ మల్కాజ్గిరి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా.. అని మల్కాజిగిరి లో ఎక్కడ పోయినా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నరని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తితో హామీల అమలుపై ఉన్న కమిట్మెంట్ చూసి కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నరని పట్నం సునీత గెలుపును ఎవరు అడ్డుకోలేరని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి చరిత్ర సృష్టిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి చేసే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. ప్రచారం కొనసాగిస్తున్నామని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు., నల్గొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు,చంద్రబాబు మధు యాస్కి గౌడ్ ను కలిశారు.అభిమానులు ఎంతో ఉత్సాహంగా



పాల్గొన్నారు...

## నూతన దంపతులను ఆశీర్వదించిన కంకణాల నివేదిత రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల కోర్డినేటర్ రేమడల రమేష్ రత్నకుమారి ల వివాహానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన బిజెపి నాగార్జున సాగర్ నియోజకవర్గం ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డివారితో పాటు భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు శ్రీ ఇస్లావత్ బాలాజీ నాయక్ జిల్లా కార్యదర్శి పె%శీ%దోటి శిరీష పెద్దవుర మండలం అధ్యక్షులు ఎరుకొండ నర్సింహ హాలియా టౌన్ అధ్యక్షులు ప్రవీణ్ త్రిపురారం మండల నాయకులు పొనుగోటి హరీష్, మండలం కోర్డినేటర్ కొప్పు సోమయ్య చెదురుపల్లి శ్రీనివాస్ మామిడి మహేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది..

## సన్నాహక సమావేశ ప్రోటెన్నెట్ రిలీజ్



ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం /హాలియా

ఈ నెల 30వ తేదీ మంగళవారం రోజు హాలియా మున్సిపాలిటీ శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్లో ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ,స్టేట్ ఎస్టి మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ పాల్గొంటారు నల్లగొండ జిల్లా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో 7 అసెంబ్లీ స్థానాల గిరిజన నాయకులు ఈ సమావేశానికి విజయవంతం చేయాలని ఇస్లావత్ బాలాజీ నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పానుగోతు రవికుమార్ నాయక్ , జిల్లా నాయకులు అంజి నాయక్ ,ఎస్టి మోర్చా నియోజకవర్గ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, జటవత్ గణేష్ రాథోడ్ , మండల నాయకులు మోహన్ నాయక్, పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమఖ్య అధ్యక్షుని నియామకం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి



చేనేత పద్మ సమఖ్య జగిత్యాల జిల్లా రాయికల్ మండల అధ్యక్షునిగా రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల ప్రవీణ్ నేత ని రాష్ట్ర అధికార ప్రతినిధి రాపల్లి బాలరాజు నియమించడం జరిగింది ఈ నియామకానికి సహకరించిన వారికి ప్రవీణ్ కుమార్ నేత కృతజ్ఞతలు తెలిపారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్/ నాగార్జునసాగర్ నియోజకవర్గం /నిడమనూరు

నల్గొండ జిల్లా,నిడమనూరు మండలం, సాయి ఫంక్షన్ హాల్,శాఖాపురం గ్రామంలో శ్రీనాథపురం గ్రామవాస్తవ్యులు అయినటువంటి పందుల సత్యనారాయణ -శైలజ ల కుమారులు రామ్ చరణ్, వరుణ్ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ యంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కలసాని చంద్రశేఖర్ యాదవ్, అబ్దుల్ కరీం, గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, నెమలి శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమేష్ చారి మరియు తదితరులు పాల్గొన్నారు...

### చికాగో అమరుల త్యాగాలకు గుర్తుగా..

# ఊరు వాడ ఎర్రజెండాలు ఎగురవేయండి....

- సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

138వమేడే కార్యక్రమాల విజయవంతంకై సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ లో .ఏఐటీయూసీ మేడే వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ఆవిష్కరించి మాట్లాడుతూ,,1886 లోపని భద్రత పనిగంటలు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమరవీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలనిపిలుపు ఇచ్చారు.కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలనివిజ్ఞప్తి చేశారు కనీస వేతనాలుపని భద్రత హమాలికార్మికులకు సమగ్ర చట్టం.. ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో

ఏఐటీయూసీ హమాలీ సంఘం అధ్యక్షులు గోస్కల సదయ్య. విలేజ్ కురుమ సంఘం అధ్యక్షులు తొంటి బీరయ్య . కొమ్ము ఓదెలు తొంటి మల్లయ్య నల్లవెల్లి రమేష్ రాజయ్య కిరణ్ రాహుల్ శీను సంపత్ గట్టయ్య సంపతు తదితరులు పాల్గొన్నారు.



# ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా సాగిన పోచమ్మ బోనాలు...

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

సుల్తానాబాద్, మండల కేంద్రంలోని పూసాల లో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలను పద్మశాలి పెగడ వంశీయులు కనుల పండుగగా నిర్వహించారు. పద్మశాలి పెగడ వంశీయుల ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల వేడుకలలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లి బోనాలతో ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఉదయం ఇంటికో బోనంతో పుర వీధిలో గుండా డప్పు చప్పుడు బైండ్ల పూజారుల ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది పోచమ్మ బోనాలు. ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి మహిళలు తలపై బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి నూతనంగా ఏర్పాటు చేసిన నాభి శీల బొడ్రాయి నుండి ర్యాలీ పోచమ్మ దేవాలయానికి చేరుకుంది దేవాలయంలో పట్నం వేసి బైండ్ల పూజారులు వేడుకలు నిర్వహించారు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెగడ వంశస్థులు బంధుమిత్రులు పలువురు పాల్గొన్నారు.



## హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనార్టీలకు ఓటు వేసేందుకు ముందుగా ఓటు వేయడానికి వెసులుబాటు కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం, మైనార్టీలకు ఓటు వేసేందుకు ముందుగా ఓటు వేయడానికి వెసులుబాటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ అన్నారు. కేంద్ర, ఎన్నికల కమిషనర్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీలు పవిత్రమైన హజ్ యాత్రకు వచ్చే నెల 7 లేదా తొమ్మిదో తారీఖు నాడు రాష్ట్రంలో ఉన్న ముస్లింలు ఎత్తున హజ్ యాత్రకు వెళ్తారని అయన అన్నారు. ఓటు హక్కు గురించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పెద్దగా ప్రచారాలు చేస్తున్నారు.దేశ వ్యాప్తంగా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనారిటీలకు ఓటు వేసే అవకాశం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కల్పించాలని అయన అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన...

### - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి :



పెద్దపల్లి ప్రభుత్వ డీగ్రి కళాశాలలో జరిగిన మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షలను ఆదివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిమిత్తం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ పరీక్షను పెద్దపల్లి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు, 1263 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు రిజిస్టర్ చేసుకోగా, 1140 మంది విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారని, 123 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు.

పరీక్షలు సజావుగా నిర్వహణకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లను నియమించిపారదర్శకంగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 6 లక్షలకు పైగా నగదు జప్తు, 92 లక్షల 46 వేలకు పైగా విడుదల.......



- రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయ లను జప్తు చేసి, వీటిలో 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 9 లక్షల 85 వేల 850 రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 3 లక్షల 8 వేల 990రూపాయలు విడుదల చేశామని అన్నారు.

పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు.

చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 37 లక్షల 45 వేల 272 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 27 వేల 730 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 14 లక్షల 15 వేల 690 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నారాయణపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపూర్ మండలంలో బిఆర్ఎస్ ఖాళీ.గత అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు మద్యలో జరిగిన పరిణామాలు రాష్ట్రంలో ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ ఆదికారంలోకి రావడం మునుగొడు నీయోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవడం తదితర పరిణామాల వల్ల నారాయణపూర్ మండలంలో బిఅర్ఎస్ పార్టీ పైన తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది.ఆదివారం రోజు బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు కత్తులలక్ష్మయ్యతో పాటు మండల నాయకులు రాజగోపాల్ రెడ్డి సమక్షం లో చేరారు. ఇప్పటికే ఎంపిపి గుత్తాఉమాప్రేమ్చందర్ రెడ్డి జెడ్పిటీసీ భానుమతివేంకటేశ్, సింగిల్విండో చైర్మన్ జక్కిడిజంగారెడ్డి, చిమిర్యాల సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి,తదితర ముఖ్యమైన బిఅర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాట పట్టారు.మరో రెండుమూడు రోజుల్లో బిఅర్ఎస్ పార్టీ మండల మిగతా నాయకులు కూడ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దమైనట్లు విశ్వసనియ వర్గాల ద్వార తెలిసింది.దీని ద్వార లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మండలంలో భారీ మేజారిటీ దిశగా ముందుకు సాగుతుంది.ఈ ఆరునెలల కాలంలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు పార్టీ మారడంతో రాజకీయ సమీకరణాలు మండలంలో పూర్తిగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ చేరికలతో ముందుకు



దూసుకపోతుంది.

# భువనగిరి మినహా 16 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సిపిఐఎం మద్దతు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

ఆదివారం. సీపీఐ.ఎం రాష్ట్ర కార్యదర్శివర్గం టి జ్యోతి అధ్యక్షతన సమావేశమైంది. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాపితంగా బీజేపీ మతోన్మాద శక్తుల ఓటమి కోసం పార్టీ నిర్వహిస్తున్న రాజకీయ ప్రచారం గురించి సమావేశం సమీక్షించింది. దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు బీజేపీ చేసిన అన్యాయాలను ఎండగట్టే కృషిని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించింది.

ఈ కృషికి తోడ్పడేందుకు, పార్టీ యొక్క స్వతంత్ర రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకుగాను భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఐ.ఎంఅభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను బలపర్చాలని విజ్ఞప్తి చేస్తున్నది.భువనగిరి పార్లమెంట్ లో సిపిఎం స్వతంత్రగానే పోటీ చేస్తుందని.

మిగిలిన 16 స్థానాలలో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ఇండియా బ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు



# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించండి

మాజీ మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం

ఆదివారం రోజున మంచిర్యాల మున్సిపాలిటీ లోని 16వ వార్డులో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గడప గడపకు ప్రచారం నిర్వహించి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు.

అలాగే అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి, ఓటు వేయకుండా కారు గుర్తు కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతు రుణమాఫీలో భాగంగా 2 లక్షల రూపాయలు ఒకేసారి అమలు చేయలేక మాట దాటవేస్తూ ప్రతి ఇంటిలోని మహిళలకు 2500 రూపాయలు అమలు చేయలేక కాలయాపన చేస్తూ మోసపూరితమైన గారడీలు చేస్తుందని అన్నారు.



# న్యాయవాదులకు ధ్యాన శిక్షణ తరగతులు

//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి// ఏప్రిల్ 29//

మంచిర్యాల న్యాయస్థానం బార్ అసోసియేషన్ హాల్ లో గత మూడు రోజులు నుండి మంచిర్యాల జిల్లా హార్ట్ ఫుల్ నెస్ మాస్టర్ పద్మావతి, కళ్యాణ్ మరియు పవన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం చివరి రోజు కార్యక్రమం లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికీ ఐడెంటిటీ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరం జగన్ మాట్లాడుతూ సమాజానికి న్యాయవాదులు ఎంతో అవసరమని కోర్ట్ కేసులల్లో కూడా మానసికంగా ఉంటానే ఆరోగ్యంగా ఉంటారని వారికి ఆరోగ్యం బాగుండాలంటే ధ్యానం అవసరం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంగన్న, కోశాధికారి ఆల్లెం శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ నోముల సంతోష్ గౌడ్, లైబ్రరీ సెక్రటరీ సాగే గురువయ్య, జిల్లా కోర్ట్ పిపి పులి రాయమల్లు, సీనియర్ న్యాయవాదులు కర్రె లచ్చన్న, రవీందర్ రావు, కోట మల్లయ్య, చుంచు సదానందం, ఆకుల రవీందర్, గడ్డం శ్రీనివాస్, భుజంగ రావు, దేగ రవీందర్, న్యాయవాదులు కొట్టే తిరుపతి, రాజా రమేష్, అనుదీప్, కిన్నెర శ్రీనివాస్, రమణ రెడ్డి, ఉప్పరి సాగర్, కొట్టే నటేశ్వర్, బీమా రంజిత్, తుల ఆంజనేయులు, శేఖర్ మరియు మహిళ న్యాయవాదులు సత్య శ్రీలత, ఉమా మహేశ్వరి, సుమలత, సమత రాణి, ఉమా రాణి, సింధూర,



భవాని, లావణ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలోఇల్లు దగ్ధం అయి నష్టపోయిన బాధితు లను పరామర్శించిన : దనసరి సూర్య

బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది, ఇల్లు దగ్ధం అయినవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 28: ములుగు మండలంలోని, కొత్తూరు గ్రామం నందు అగ్ని ప్రమాదం జరుగగా అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితుల కుటుంబాలకు అండగా నిలిచి, వారికి నిత్యావసర సరుకుల కొరకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మానవ త్వాన్ని చాటుకున్నారు.

అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన ఇండ్లు, ఇంట్లో ఉన్న సామాన్లు పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే నష్టాన్ని అంచనా వేసి, నష్ట పరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన కస్తూరి నాగార్జున, కస్తూరి ఐలేష్ వారి కుటుంబా లను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే పూర్తిగా దగ్ధం అయిన ఇండ్లను చూసి చలించి వారికి తన వంతు సహాయంగా రోజు వారి నిత్యావసర సరుకుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ద్వారా ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దేవర్నేని నేపాల్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ కోశాధికారి ఆకుతోట అన్వేష్, మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దేవేందర్ రావు, మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, గ్రామ అధ్యక్షులు కోరే సుమన్, కాంగ్రెస్ నాయకులు విరమనేని రవీందర్ రావు, మెడ సమ్మి రెడ్డి, పెద్ద సమ్మిరెడ్డి, అక్కల మల్లయ్య ,జిల్లా, మండల యువజన నాయకులు పాల్గొన్నారు.


## ప్రజా గొంతుక కవి శీర్షిక



ఓటరన్న( మ్మ) ఆటవెలది మాలికలు
కాలెజీలుబదులు స్కాలరు షిప్పులు
మెస్సుబిల్లులన్ని తుస్సుతుస్సు
కేజి పీజి చదువు మ్యాజిక్కు
పండయ్యె
ప్లానులేమొ జాస్తి పనులు నాస్తి
అద్దమందె చూడుమభివృద్ధి వెన్నెల
ఓటు బలము చాటు
ఓటరన్న(మ్మ)..
ఓ కిరాణకొట్టు చీకటిధర కాదు
బతుకు పంట పండు బాట ఓటు
ఇచ్చకాల వలకు ఇంగితంకోల్పోతె
పాలుపోసినట్లె పాములకును
చెట్టు పేరు చెప్పు దిట్టలనమ్మొద్దు
ఓటుబలము చాటు ఓటరమ్మ(న్న)..
రాముడిగుడి ఇటుక భ్రమలోన
మునుగొద్దు
మెతుకు లేని జనులవెతలు చూడు
భక్తి మత్తు పెంచు బ్రాహ్మణిజము
వద్దు
మనువు కుట్రలన్ని మట్టుపెట్టు
పట్టుదలగ నడిచి బహుజన శక్తితో
ఓటు శక్తి చాటు ఓటరన్న( మ్మ)..
ఐదుయేండ్లు ఏల నధికారమిచ్చితే
ప్రసవమందుకొనక బార్షనయ్యె
మురిసితెచ్చిపెట్టిముద్దుగా ఎన్నికల్
కారణాలులేని కథలు చెప్పి
ప్రజల బతుకుదోచు పరిణామమిది
సుమా
ఓటు బలము చాటు
ఓటరన్న(మ్మ)..

ఘంటసాల పెంటయ్య ఎంఏ, బి ఎడ్. తెలుగు బోధకులు, ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, వికారాబాద్ జిల్లా. చరవాణి : 9704869335.

# కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి.చౌటుప్పల్ బిఅర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆద్యక్షులు,మండల మాజీ సర్పంచులు, మండల బిఅర్ఎస్,బిజెపి ముఖ్య నాయకులు నేలపట్ల, జై కేసారం, ఎనగండితండా, ఎల్లంబావి,కాట్రేవు,ధర్మోజీ గూడెం,సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆహ్వానించారు.

# నస్పూర్ మున్సిపాలిటీలో "కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /మంచిర్యాల నియోజకవర్గం / నస్పూర్

ఆదివారం "కొక్కిరాల రఘుపతి రావు ట్రస్టు" ఆధ్వర్యంలో నస్పూర్ మున్సిపాలిటీలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కొక్కిరాల సత్యపాల్ రావు ప్రారంభించారు. నస్పూర్ మున్సిపాలిటీ లోని సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలలో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ కొక్కిరాల సత్య పాల్ రావు మాట్లాడుతూ, వేసవి కాలంలో చలివేంద్రాల తో పాటు అంబలి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం. సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి రుక్మిణి, మున్సిపల్ చైర్మన్, షర్మిళ వేణు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే లు...

ప్రజా గొంతుక ఓదెల :



బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఓదెల మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన ఆది కేశవ రావు గుండెపోటుతో మరణించారు వారి పార్థివ దేహంపై బీజేపీ జెండాకప్పి పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే లు గుజ్జుల రామకృష్ణారెడ్డి కాసిపేట లింగయ్య ఈ కార్యక్రమంలో కర్రె సంజీవరెడ్డి. కన్నం అంజన్న. పిన్నింటి రాజు. శనిగరపు రమేష్. పల్లె సదానందం. క్రాంతి. సమ్మయ్య. జ్యోతి బస్. పృద్విరాజ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీ కృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



ప్రజా గొంతుక ఓదెల :

ఆదివారం రోజున సాయంత్రం ఓదెల మండలంలోని మడక గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ప్రచారం నిర్వహించి మే13వ తేదీ జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గోశిక రాజేశం ఇంటింటా ప్రచార భాగంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టు వీలర్ మెకానిక్
## యువజన సంఘం తరపున ఆర్థిక సాయం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి టు వీలర్ మెకానిక్ యువజన సంఘం వనపర్తి పట్టణానికి చెందిన టూవీలర్ మెకానిక్ రాఘవేంద్ర అనే యువకుడు గత రెండు నెలల క్రితం మరణించడం జరిగింది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణం అందరిని కలచివేసింది. అతనికి భార్య కుమార్తె ఉన్నారు ఆ కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ వనపర్తి టూ వీలర్ మెకానిక్ యువజన సంఘం సభ్యులు అందరూ కలిసి డబ్బులు పోగు చేసి 51000/- జమ చేసి చావు ఖర్చులకు5000/-రూపాయలు ఇవ్వడం జరిగింది మిగతా 46000/- రూపాయలు రాఘవేంద్ర కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. ఆ పోస్ట్ ఆఫీస్ పత్రాలను భార్య కుమార్తెకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ అధ్యక్షులు కోటేష్, ఉపాధ్యక్షులు మల్లేష్, కోశాధికారి మల్లేష్, సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## స్వయం ఉపాది పై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి:: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజా గొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 28: ములుగు జిల్లాలోని మహిళకు, యువత కు జీవనోపాధి కల్పించి, ఆర్థికంగా ఎదగాలనే ఆలోచ నతో వారికి నచ్చిన వివిధ రంగాలలో స్వయం ఉపాది పై శిక్షణా తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యం లో హనుమ కొండ జిల్లాలో, హసనపర్తి గ్రామంలో, గ్రామీణ స్వయం ఉపాది శిక్షణ సంస్థ వారు

ఈ కార్యక్రమాని నిర్వహి స్తున్నారు. ములుగు జిల్లా నుండి శిక్షణా తరగతులకు వెళ్ళే వారికి ఎలాంటి రవాణా ఖర్చు లేకుండా ములుగు నుండి హసనపర్తి వరకు తగు ఏర్పాట్లు చేయుచున్నారు. శిక్షణా కాలం పూర్తి అయ్యే వరకు భోజనం, ఉండటానికి వసతి, పూర్తిగా ఉచితంగా సంభందిత సంస్థ ఏర్పాట్లు చేయనున్నారని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమము

## దుర్గామాతను
### దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని దుర్గమ్మ తల్లిని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాద్,లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అందర్నీ చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ సందర్భంగా వేముల వెంకట్, దుర్గేశ్ వీరి వెంట నాయకులు జంగిటీ నరేష్, చెరుకూరి శ్రీనివాస్, బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమస్థాన్ పల్లిలో నూతన
# రామాలయం ప్రారంభంలో పాల్గొన్న ఎంఎల్ఏ,నేతలు





ప్రజా గొంతుక /మునుగోడు ఏప్రిల్ 28 : మునుగోడు మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ ధ్వజస్తంభ సహిత నాభి శిల బొడ్రాయి ప్రతిష్ట వైభవంగా నిర్వహించడం జరిగింది.ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని గ్రామస్థులతో కలిసి పూజలు నిర్వహించారు..రామాలయంలో విగ్రహాల దాత మునుగోడు గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సన్మానించారు. ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,పంతంగి స్వామి, జాజుల స్వామి,,గ్రామస్థులు ,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత



-పేదింటి పెళ్లికి పెద్దన్న

ల ఆదుకున్న కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

కొన్నే గ్రామంలో కలకుంట్ల పోచయ్య జ్యోతి గార్ల కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి ఆర్థిక ఆర్థిక సాయం గాను 5000 ఐదువేల రూపాయలు అందించిన లికోదూరు శివకుమార్ గౌడ్.

ఈ కార్యక్రమంలో ఎలికట్టే శ్రీనివాస్, బిక్షపతి,చీర నరేష్, కలకుంట్ల స్వామి, అంబాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత

పేదింటి పెళ్లికి పెద్దన్న

ల ఆదుకున్న కోడూరు శివకుమార్ గౌడ్

ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

కొన్నే గ్రామంలో కలకుంట్ల పోచయ్య జ్యోతి గార్ల కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి ఆర్థిక ఆర్థిక సాయం గాను 5000 ఐదువేల రూపాయలు అందించిన లికోదూరు శివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎలికట్టే శ్రీనివాస్, బిక్షపతి,చీర నరేష్, కలకుంట్ల



స్వామి, అంబాల రాములు తదితరులు పాల్గొన్నారు.